క్లుప్తంగా

పదింతల ఆనందం


సంతోషి

యశస్విని

వర్షిత

శ్రీనిజ

చిత్తూరు కలెక్టరేట్: నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు.ఈ పాఠశాలల నుంచి 2888 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 2671 మంది ఉత్తీర్ణత చెందారు. ఈ ఫలితాల్లో అధికంగా బాలికలే ఉత్తీర్ణత సాధించారు. 1333 మంది బాలురకు గాను 1338 మంది ఉత్తీర్ణత బాలికలు ఉత్తీర్ణత చెందారు. 217 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. చిత్తూరు నగర పాఠశాలల్లో చదివిన విద్యార్థులు 92.80 శాతం ఫలితాలను కై వసం చేసుకున్నారు.

నగరంలోని ప్రభుత్వ పాఠశాలల టాపర్స్
కణ్ణన్ ప్రభుత్వ పాఠశాల: సంతోషి (588)
పీసీఆర్ పాఠశాల: యశస్విని (551)
ఏపీఎస్‌డబ్ల్యూఆర్: వర్షిత (584)
ప్రభుత్వ ఉన్నత పాఠశాల: శ్రీనిజ (557)

మహాభారతం ప్రారంభం

చిత్తూరు రూరల్(కాణిపాకం): చిత్తూరు మండలం పెరుమాళ్లకండ్రిగ గ్రామంలో మహాభారత యజ్ఞం ప్రారంభమైంది. మంగళవారం మధ్యాహ్నం హరికథ కాలక్షేపం నిర్వహించారు. భాగవతారిణి జోత్స్న కథ చెబుతూ గ్రామస్తులను అలరించారు. రాత్రి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ఇంటింటా పూజలు అందించి కర్పూర హారతులు పట్టారు.

మాతృమరణాల కట్టడికి కృషి


మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ రవిరాజు

చిత్తూరు రూరల్(కాణిపాకం): మాతృ మరణాల నివారణే లక్ష్యంగా పనిచేయాలని ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ రవిరాజు ఆదేశించారు. చిత్తూరు నగరంలోని తన కార్యాలయంలో సోమవారం గర్భిణుల సంరక్షణపై ఎంఎల్‌పీ హెచ్‌ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాతృమరణాలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. వివాహ ప్రాధాన్యతపై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించాలని చెప్పారు. గర్భిణులపై దృష్టి సారించి, వారికి ప్రభుత్వ వైద్య సేవలు అందేలా చూడాలని కోరారు. ప్రసవాలకు ప్రభుత్వ ఆస్పత్రికి రెఫర్ చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అధికారులు హర్షవర్ధన్, సంధ్య, దినేష్, దుర్గాప్రసాద్, రమేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ కీలకపాత్ర

చిత్తూరు రూరల్(కాణిపాకం): వైద్య రంగంలో ఫిజియోథెరపీ కీలకపాత్ర పోషిస్తోందని అపోలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ వినోద్ భట్ అన్నారు. చిత్తూరులోని అపోలో కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీలో సోమవారం వైట్ కోట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు వైట్ కోట్‌ను బహుకరించారు.

కాళభైరవేశ్వరునికి వెండి కానుకల సమర్పణ


ఆభరణాలను అందజేస్తున్న దాత

తవణంపల్లె: మండల కేంద్రంలో వెలసిన కాళభైరవేశ్వర స్వామికి వెండి కానుకలను దాతలు సమర్పించారు. చిగరాకులపల్లెకు చెందిన జయచంద్రారెడ్డి కుటుంబసభ్యులు సోమవారం స్వామికి అభిషేకం, పూజలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దాత జయచంద్రారెడ్డి సుమారు రెండు కిలోల బరువుండే రూ.2 లక్షల విలువ కలిగిన వెండి ఆభరణాలను ఆలయ పూజారి సుబ్రమణ్యంకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

చిత్రలేఖన పోటీల్లో యాదమరి విద్యార్థులకు పతకాలు


అవార్డులు అందుకున్న విద్యార్థులు

యాదమరి(బంగారుపాళెం): యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో జాతీయ స్థాయిలో అవార్డులు పొందినట్లు డ్రాయింగ్ మాస్టర్ దామోదరాచారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడలో గత నెల 'డ్రీమ్ చిల్డ్రన్ ఆర్ట్ అకాడమీ' ఆధ్వర్యంలో అఖిల భారత బాలల చిత్రకళా పోటీలను నిర్వహించినట్లు వివరించారు. పోటీల్లో యాదమరి పాఠశాలలో 3వ తరగతి కీర్తన (బంగారు పతకం), 4వ తరగతి సోనిహారిక, పూజిత(స్వర్ణం), వసీఫాజైనబ్(రజతం), 6వ తరగతి లహరి (స్వర్ణం) 7వ తరగతి మిస్బా(స్వర్ణం), 5వ తరగతి అనురాధ (రజతం), 7వ తరగతి రాహుల్, సుహానా, భవిత (రజతం), 9వతరగతి కల్పనశ్రీ, జాహ్నవి రజిత పతకాలు అందుకున్నట్లు ఆయన ఆ ప్రకటలో పేర్కొన్నారు.

సర్కారు బడిలో మెరిసిన మాణిక్యాలు



ఐరాల: మండల టాపర్ బిందుసాయిని సత్కరిస్తున్న ఎంఈఓలు, యాదమరి: మండల టాపర్ నందినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బంగారుపాళెం: పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు ప్రతిభ చూపారు. ఉత్తమ మార్కులతో సత్తాచాటారు. పూతలపట్టు నియోజకవర్గంలోని మొత్తం 48 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 1949 మంది పరీక్షలు రాయగా అందులో 1,826 మంది ఉత్తీర్ణులయ్యారు. బంగారుపాళెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న మోనీష్ 579 మార్కులతో మండలంలో టాపర్‌గా నిలిచాడు. తవణంపల్లె మండలం అరగొండ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని హిందుమతి 569 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. యాదమరి మండలం ఆరిమాకులపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థిని నందిని 582 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. ఐరాల మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బిందుసాయి 587 మార్కులు సాధించింది. పూతలపట్టు మండలంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి తేజేష్ నాయక్ 577 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం పై ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు సత్కారం

ఐరాల: ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని బిందుసాయి, తృతీయ స్థానం సాధించిన చైతన్యను సోమవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓలు రుషేంద్రబాబు, దామోదర్‌నాయుడు విద్యార్థులను సత్కారించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు ప్రాముఖ్యత ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థిని తల్లి స్వప్న పాల్గొన్నారు.


తేజేష్‌నాయక్ పూతలపట్టు

మోనీష్ బంగారుపాళెం

హిందుమతి తవణంపల్లె

పూతలపట్టు నియోజకవర్గంలో ఉత్తీర్ణులైనవారు

మండలం	హాజరైన వారు	పాసైనవారు
బంగారుపాళెం	540	467
తవణంపల్లె	238	234
ఐరాల	387	383
యాదమరి	366	329
పూతలపట్టు	418	413
నియోజకవర్గం మండల టాపర్స్		
ఐరాల	బిందుసాయి	587
యాదమరి	నందిని	582
బంగారుపాళెం	మోనీష్	579
పూతలపట్టు	తేజేష్ నాయక్	577
తవణంపల్లె	హిందుమతి	569


సోఫియా

త్రిష

షబ్రీన్

విజయశ్రీ

లలిత్య

రితిక

గుడిపాలలో 97.28 శాతం ఉత్తీర్ణత

గుడిపాల: మండలంలోని పదవ తరగతి విద్యార్థులు 97.28 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో రామ్‌నాయక్ సోమవారం తెలిపారు. ఏఎల్ పురం పాఠశాలలో 31 మందికి 31 మంది (100 శాతం) ఉత్తీర్ణత శాతం, కమ్మతిమ్మాపల్లెలో 41 మందికి గాను 41 మంది (100 శాతం) ఉత్తీర్ణత, బొమ్మసముద్రం 56 మందికి గాను 56 మంది (100 శాతం), చిత్తపారలో 14మందికి గాను 13మంది పాసై 92.85శాతం, నరహరిపేట హైస్కూల్‌లో 110 మందికి గాను 105 మంది (95.45 శాతం) దేవి పాఠశాలలో 10మందికి గాను 10 మంది (100 శాతం) ఉత్తీర్ణత, శ్రీరంగంపల్లె హైస్కూల్‌లో 33 మందికి గాను 31 మంది (93.23 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలియజేశారు. బొమ్మసముద్రం పాఠశాలకు చెందిన సోఫియా 579 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. పాఠశాలలోని త్రిష 571 మార్కులతో రెండో స్థానం, షబ్రిన్ 572 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. మండలంలో 295మందికి గాను 287 మంది ఉత్తీర్ణ సాధించారు.

ఎగబాకిన ఉత్తీర్ణత 22 శాతం

గత సంవత్సరం పదవ తరగతి పలితాల్లో 75.67శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రస్తుతం 97.28 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 300 మంది పరీక్షలు రాస్తే 227 మంది మాత్రమే పాసయ్యారు. ప్రస్తుతం 295 మందికి గాను 287 మంది పాసయ్యారు. ప్రభుత్వ బడుల్లో గత సంవత్సరానికి ఇప్పటికే రూపురేఖలు మారాయని విద్యార్థులు తల్లిదండ్రులు చెబుతున్నారు.

తవణంపల్లెలో 97.8 శాతం ఉత్తీర్ణత

తవణంపల్లె: పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలోని బాలికలు వంద శాతం ఉత్తీర్ణత సాధించగా, నలుగురు మాత్రమే ఫెయిల్ అయ్యారు. మండలంలోని అరగొండ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని హిందుమతి 569 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాలలో విద్యార్థినులు 50 మందికి 50 మంది ఉత్తీర్ణులయ్యారు. అరగొండ బాలుర ఉన్నత పాఠశాలలో 54 మందికి 53 మంది ఉత్తీర్ణత సాధించారు. తవణంపల్లె హైస్కూల్లో 71 మందికి గాను 68 మంది ఉత్తీర్ణత సాధించారు. వెంగంపల్లె హైస్కూల్లో 9 మందికి గానూ అందరూ ఉత్తీర్ణులయ్యారు. తొడతర హైస్కూల్లో 38 మంది పరీక్షలు రాసి వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. కృష్ణాపురం హైస్కూల్లో 16 మందికి గాను అందరూ పాసయ్యారు. మండలంలో 238 మందికి గాను 124 మంది విద్యార్థులు(బాలురు), 110 మంది విద్యార్థినులు(బాలికలు) ఉత్తీర్ణులై 97.8 శాతం ఉత్తీర్ణత సాధించారు.

చిత్తూరు మండలంలో పది ఫలితాలు

చిత్తూరు రూరల్(కాణిపాకం): చిత్తూరు మండలంలో పది ఫలితాల్లో ప్రభుత్వ బడులు 97.14 శాతం ఉత్తీర్ణతను సాధించాయి. మండలంలోని ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో 210 మందికి గాను 204 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో మండలానికి 97.14 శాతం ఫలితాలు వచ్చాయి. బీఎన్‌ఆర్‌పేట పాఠశాలకు చెందిన విజయశ్రీకి 559 మార్కులు, తుమ్మిందకు చెందిన పూజకు 554 వచ్చినట్లు ఎంఈఓ సెల్వరాజ్ పేర్కొన్నారు.

తవణంపల్లె ఎంపీపీగా ప్రతాప్ రెడ్డి


ఎంపీపీగా బాధ్యతలు స్వీకరిస్తున్న పట్నం ప్రతాప్ రెడ్డి

తవణంపల్లె: మండల పరిషత్ అధ్యక్షులుగా కె.ప్రతాప్ సుందర రాయల్ రెడ్డి(పట్నం ప్రతాప్‌రెడ్డి) సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎంపీపీగా కొనసాగిన గీతారెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైస్ ఎంపీపీగా ఉన్న ప్రతాప్ సుందర రాయల్ రెడ్డిని ఎంపీపీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సీనియర్ వైఎస్సార్ సీపీ నాయకులు, మండల పార్టీ ఇన్‌చార్జి, పారిశ్రామికవేత్త జి.ప్రకాష్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ నాయకులు సమక్షంలో పదవీబాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల అధికారులను సమన్వయం చేసుకొని మండల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు రవిరెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, శరత్‌రెడ్డి, మధుకుమార్, పూర్ణచంద్రారెడ్డి, బాబ్జిరెడ్డి, డేవిడ్, సురేష్, శివాజిరెడ్డి, నాని, విజయ్, మురుగన్, పరదేశి, మునివెంకటరెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి ప్రియాంక

పూతలపట్టు: మండల పరిధిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టినట్లు ఎంపీడీఓ ప్రసన్న కుమారి తెలిపారు. మండల కేంద్రంలోని సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఎక్కడైనా తాగునీటి సమస్యను ఉంటే వాటిని వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. తద్వారా సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించనున్నట్లు తెలిపారు. బైటపల్లి ఎంపీటీసీ సిద్దారెడ్డి మాట్లాడుతూ తన పంచాయతీ పరిధిలోని ట్యాంకు నుంచి వీధుల్లో వెళ్లే తాగునీటిని కొందరు వారి ఇంటికి కొత్త పైపుల ద్వారా తరలిస్తున్నారని ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఆర్‌డబ్ల్యూ ఏఈ రమేష్ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ప్రియాంక మాట్లాడుతూ ఎండవల్ల కలిగే నష్టాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను కార్యదర్శులకు వివరించారు. వారి పంచాయతీ పరిధిలోని ప్రజలకు వివరించాలని, ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో మంచి నీటిని ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండలో తిరగకుండా, నీడలో ఉండడానికి ప్రయత్నించాలని సూచించారు. గ్రామాల్లో వెళ్లి గ్రామ ప్రజలకు పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించాలని సూచించారు. ఎండ తీవ్రతకు గురైన వారిని వెంటనే గ్రామానికి దగ్గరలో నున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమారి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దేవిక, సర్పంచ్ సంఘ అధ్యక్షులు జయచంద్రారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు జయచంద్రారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కూటమికి బుద్ధి చెప్పండి

- పారదర్శక పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీకి అండగా నిలవండి
- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి


నారసింహనపల్లెలో ప్రజలకు అభివాదం చేస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్


గొల్లమడుగు ఎన్నికల ప్రచారంలో చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి

గుడిపాల: అధికారం కోసం కుట్రలు, కుతంత్రాలు చేస్తున్న టీడీపీ కూటమికి మరోసారి ఓటుతో బుద్ధి చెప్పాలని చిత్తూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గొల్లమడుగు పంచాయతీలో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకుడు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ కరపత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ నేరుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పోటీ పడలేక చంద్రబాబు పొత్తులతో వస్తున్నారన్నారు. 2014లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను పట్టించుకోలేదని గుర్తుచేశారు. వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని స్పష్టం చేశారు. అలాంటి చంద్రబాబు మళ్లీ ఇప్పుడు బీజేపీ, జనసేనతో పొత్తుపెట్టుకొని తప్పుడు హామీలతో వస్తున్నాడని గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సారి ఆయన ఎన్ని కుట్రలు పన్నినా వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమన్నారు. పార్టీలు, కులమతాలు, వర్గాలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. గత టీడీపీ పాలనకు నేటి వైఎస్సార్‌సీపీ పాలనకు గల తేడాను గమనించాలన్నారు. గతంలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు నేరుగా అర్హుల ఇంటివద్దకే పథకాలు వస్తున్నాయన్నారు. పారదర్శక పాలన కొనసాగాలంటే, పేదలకు మరింత మేలు జరగాలంటే మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, ఇందుకు మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ రమ్య, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు రజినీకాంత్, మధుసూదన్ రాయల్, మధుసూదన్‌రెడ్డి, ప్రవీణ్, ప్రసాద్, ఎంపీటీసీలు మొగిలిరెడ్డి, డానియల్, రవి, వైఎస్సార్ సీపీ నాయకులు రాజా, కారిమేఘన్, ఈశ్వర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, కలైఅరసి, జయశేఖర్‌రెడ్డి, ప్రకాష్, దయానందరెడ్డి, గోపి, సాయిక్రిష్ణ, శిలంబరసన్, వరదరాజులురెడ్డి, వెంకటేశులురెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ప్రకాష్‌లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు నంగమంగళంలో ప్రచారం

మండలంలోని నంగళమంగళం, గట్రాళ్లమిట్ట పంచాయతీలో మంగళవారం సాయంత్రం చిత్తూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జనార్దన్ అన్నారు.

మళ్లీ వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే

చిత్తూరు కార్పొరేషన్: చంద్రబాబు ఎన్ని పార్టీలతో జత కట్టినా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని వైఎస్సార్ సీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి తెలిపారు. నగర పరిధిలోని 190 రామాపురంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ప్రజల ఉత్సాహాన్ని చూస్తుంటే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చిత్తూరు నుంచి 30 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమనిపిస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారంలో వచ్చాక నియోజకవర్గంలోని సమస్యలన్నీ పరిష్కరించుకుందామన్నారు. కార్యక్రమంలో మేయర్ అముద, కార్పొరేటర్, నాయకులు మధురెడ్డి, మధుసూదన్‌రాయల్, కిషోర్‌యాదవ్, జాషువా, నరేష్, ప్రేమ్‌కుమార్, రాజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. సంతపేటలో విజయానందరెడ్డి సతీమణి ఇందుమతి ప్రచారం చేశారు. మహిళలకు ప్రాధాన్యతనిస్తూ జగనన్న సంక్షేమ పథకాలన్నీ వారి పేరిట అందిస్తున్నారని గుర్తుచేశారు. సొంత ఇంటి కలను నిజం చేశారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రేఖ, నాయకులు నారాయణ, అంజలిరెడ్డి, ప్రతిమారెడ్డి తదితరులు పాల్గొన్నారు. న్యూ ప్రశాంత్‌నగర్ కాలనీలో బీసీ నాయకులు రావూరి ఈశ్వర్‌రావు, నాయకులు హేమారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఎస్టేట్‌లో కార్పొరేటర్ హరిణిరెడ్డి, చవటపల్లెలో టౌన్‌బ్యాంకు చైర్మన్ రాంగణేష్, కార్పొరేటర్ సహదేవన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరంలోని పలు డివిజన్లలో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి ఎన్నికల్లో గెలిపించాలని కార్పొరేటర్లు, నాయకులు ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి గెలిపించుకుంటే సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగుతాయన్నారు.


సంతపేటలో ఇందుమతి ప్రచారం


ఎస్టేట్‌లో కార్పొరేటర్ హరిణిరెడ్డి ప్రచారం

వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీదే విజయం

తవణంపల్లె: ప్రతిపక్ష కుట్రలను భగ్నం చేసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందని వైఎస్సార్‌సీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ స్పష్టం చేశారు. మండలంలోని తెల్లగుండ్లపల్లె, నలిశెట్టిపల్లె, సరకల్లు గురుకువారిపల్లె పంచాయతీలో సోమవారం ఆయన ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి, ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలన అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు హరిరెడ్డి, పార్టీ నాయకులు ప్రకాష్‌బాబు రెడ్డి, మధుకుమార్, జనార్దన్‌యాదవ్, వాసుయాదవ్, కోదండ, ఉమామహేశ్వరరెడ్డి, యుగంధర్‌రెడ్డి, పూర్ణచంద్రయాదవ్, ఆనందయ్య, రామమూర్తియాదవ్, రవిరెడ్డి పాల్గొన్నారు.

ఐదో రోజు 7 నామినేషన్లు

పూతలపట్టు: మండల కేంద్రంలోని రిటర్నింగ్ కార్యాలయంలో సోమవారం 7 నామినేషన్లు దాఖలయ్యాయని ఆర్వో చిన్నయ్య తెలిపారు. బీఎస్పీ తరపున కాణిపాకం నాగేశ్వరరావు 2, అఖిల భారత జనసంఘ్ పార్టీ తరపున కట్టమంచి విశ్వనాథ సాయి మోహన్1, తెలుగుదేశం పార్టీ తరపున మురళీమోహన్ 1, వైఎస్సార్‌సీపీ తరపున సునీల్‌కుమార్ 1, కాంగ్రెస్ పార్టీ తరపున ఎంఎస్‌బాబు 1, ఇండిపెండెంట్‌గా ఆర్ రాజా 1 మొత్తం 7 నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు. ఐదవరోజు నామినేషన్ల ప్రక్రియ కొనసాగిందని చెప్పారు.

పదిలో ప్రతిభ చాటిన ప్రైవేటు పాఠశాలలు

చిత్తూరు కలెక్టరేట్ : నగరంలోని పలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఆయా పాఠశాలల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్‌లు అభినందించారు. నగరంలోని విజ్ఞానదీప్తి పాఠశాలలో చదువుతున్న గీతిక 600 మార్కులకు 592, జాహ్నవి 590, ఈష 589, శరణ్య 583 మార్కులు సాధించినట్లు ఆ విద్యాసంస్థల నిర్వాహకులు రామచంద్రారెడ్డి, ప్రకాష్‌చంద్రారెడ్డి, నరేష్ చంద్రారెడ్డి వెల్లడించారు. ర్యాంకర్స్ పాఠశాలలో చదివిన ధాత్రి 581, తనూష 570, దీప్తిమయి 569 మార్కులు సాధించారని కరస్పాండెంట్ రమణారెడ్డి తెలిపారు. గిరిపేంటలోని దేవి పాఠశాలలో రితీష్ 556, భవ్య 526 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ ప్రసాద్ వెల్లడించారు. కొంగారెడ్డిపల్లిలోని సంసిద్ధ్ క్యాంఫోర్డ్ పాఠశాలలో దిశ్వంత్ 590, వర్ష 589, షాహిస్తా 588 మార్కులు సాధించారని హెచ్ఎం భారతి తెలిపారు. గాంధీరోడ్డులోని లిటిల్‌రోస్ పాఠశాలలో చదివిన వరుణ్ 586, అరుణ్ 579 మార్కులు సాధించారని కరస్పాండెంట్ గోపాలకృష్ణమూర్తి పేర్కొన్నారు. నగరంలోని మురుగానపల్లిలోని కేశవరెడ్డి పాఠశాలలో హేమచంద్రన్ 593 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ ముకీద్ వెల్లడించారు.





సత్తా చాటిన విజ్ఞానదీప్తి పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు, కొంగారెడ్డిపల్లి సంసిద్ధ్ క్యాంఫోర్డ్ విద్యార్థులు, దేవీ పాఠశాల విద్యార్థులు, ర్యాంకర్స్ పాఠశాల విద్యార్థిని ధాత్రి